# ఇనుమడించిన ప్రేమ

"ఒరేయి నాన్నగారొచ్చార్రా" చుకుగా మా అన్నయ్య పిల్చాడు నన్ను వెనకగదిలో వున్న నేను ఒక్క అంగలో సావిట్లోకివచ్చి నాన్నగార్ని పరామర్శించాను "ఇదేనా రావడం నాన్నా మెయిలు లేటా?"

"ఔనురా, మెయిలు గంట లేటు"

"కాళ్లు కడుక్కో నాన్నా, నీళ్ళు తెస్తా" అంటూ అన్నయ్య బాత్‌రూమ్ లోకి వెళ్ళబోయాడు

"స్నానం చెయ్యాలిరా" అంటూ తన సంచీలోంచి టవల్సు తీసి ఒకటి కట్టుకుని రెండోది బుజాలమీద వేసుకుని కిటికీలో వున్న సబ్బుపెట్టెని పట్టుకుని బాత్‌రూమ్ లోకి వెళ్తూ "బాగా చదువుతున్నావోయ్ శంకరం" అని అన్నయ్య పక్కనున్న శంకరాన్ని నవ్వుతూ ప్రశ్నించారు శంకరం చిరునవ్వునవ్వి "యేదో చదువుతున్నానండి" అని వూరుకున్నాడు

క్రిందటి సంవత్సరమే శంకరంతో పరిచయం అయింది శంకరం అన్నయ్య క్లాసుమేటు అప్పుడప్పుడు మా రూమ్‌కి వస్తూంటాడు క్రిందటిసారి మా నాన్నగారు వచ్చినప్పుడు అతన్ని చూశారు అంచేతనే ఆయన శంకరాన్ని అంత చనువుగా పిలిచారు

నాన్నగారు స్నానంచేసి, బట్టలు వేసుకొనే సరికి "హోటల్కి వెళదాం, రా, నాన్నా, కాఫీ తాగుదాం" అన్నా నేను "ఓ యస్," అంటూ నాన్నగారు బయల్దేరారు 'రండీ శంకరంగారు' అని శంకరాన్ని కూడా పిల్చాను నలుగురం హోటల్కి బయల్దేరాం హోటల్నుంచి తిరిగి వస్తూంటే "మహారాణీ పేట వెళదాం, రండ్రా" అన్నారు నాన్నగారు తొందరగా ఎందుకని అడగబోయి వూరుకున్నాడన్నయ్య నేనుండబట్టలేక అడిగేశాను, "ఇప్పుడు మహారాణిపేటెందుకు నాన్నా?"

"కృష్ణారావు గారని నా స్నేహితుడొకాయనున్నాడు ఆయన్ని అర్జంటుగా కలుసుకోవాలి" అని సమాధానమిచ్చారు. నాన్నగారు "అయితే నువ్వు వెళ్ళిరాకూడదూ? మేముకూడా వస్తే బాగుంటుందా" అని తన సందేహాన్ని వెలిబుచ్చాడు అన్నయ్య "మహారాజులా వుంటుంది నాతో రండి" అని మా ముగ్గుర్నీ వెనకేసుకుని టాక్సీని కేకేశారు నాన్నగారు

మహారాణీ పేట కృష్ణారావుగారి భవనం ముందు టాక్సీహారన్ కొట్టి ఆగింది మేం గేటు దగ్గర వెళ్లే టప్పటికి కృష్ణారావు గారు మాకు స్వాగతం చెప్పారు సావడిలో పొందికగా అమర్చబడిన కుర్చీలలో మేము ఆసీనులమయ్యాము మా రాకకి కృష్ణారావు గారు ఆశ్చర్య పడినట్లుకనపడలేదు 'ఏమిటవిశేషం' అని కూడా అడగలేదు కృష్ణారావుగారు, నాన్నగారు వారి ధోరిణి వారు మాట్లాడుకు పోతున్నారు మా ప్రక్కనే కృష్ణారావు గారి తాలూకు ఎవరో పెద్ద మనుష్యులు ముగ్గురు కూర్చుని మా వంక ఆదేపనిగా చూస్తున్నారు ఒకరిద్దరు ఆడవారు కూడా మా వంక తొంగి చూచి వెళ్లారు ఇంతలోనే కాఫీ ఫలహారాలు మాయెదుట టేబిల్ మీద వుంచబడ్డాయి అందరం వాటిని సేవించాము కాఫీ కప్పు

**శర్మ**

కింద పెడుతూ కొంచెము సంశయిస్తూ "ఆలస్యం ఎందుకు చప్పున రమ్మనండి అని కృష్ణారావు గారిని అడిగారు నాన్న" ఆ భాష మాకు అర్థం కాలేదు కృష్ణారావు గారు 'ఆల్ రైట్' అంటూ లోపలికి వెళ్ళి వచ్చారు ఆయన వెనకాలే ఒక అమ్మాయి కూడా తలవంచుకుని నెమ్మదిగా వచ్చి మాకు యెదురుగా కొంత దూరములో వున్న ఒక కుర్చీ మీద కూర్చుంది వ్యవహారం నాకు అర్థమై పోయింది అన్నయ్యకు కూడా అర్థమైయ్యే వుండవచ్చు నాకేసి అదోలా చూశాడు అటు కేసి చూడమన్నట్లు నేను చిలిపిగా చూశాను అన్నయ్య అంటీ అంటనట్టు చూశాడు ఆ అమ్మాయికేసి అన్నయ్య ఏమనుకుంటున్నాడో అని నేను వాడి మొఖంలోకి చూశా ఏదో ఆలోచనలో పడ్డాడు నాకు కాబోయే వదినగారిని నేను వూహించుకుంటూన్నాను. తేరి పారి చూశాం ఆఅమ్మాయికేసి ఆ అమ్మాయి తనలో తాను చిన్నగా నవ్వుకుంటూంది మా అన్నయ్యను చూసే అని నేను అనుకుంటూన్నాను వాడూ అలాగే అనుకుని మరోమారు చూశాడు కాదు అన్నయ్య కేసి కాదు శంకారాన్నివును చూచి నవ్వుతూంది అతను ఆ అమ్మాయి వైపు అదోలా చూచి నవ్వుతున్నాడు మా యిద్దరి వంటి మీద తేళ్లు, జెర్రులు పాకుతున్నాయి ఇంతట్లో నాన్నగారు, కృష్ణారావు గారు వీధి అరుగు మీదకి వెళ్లారు అన్నయ్య చిరాగ్గా ఒక్క అంగలో బయటికి వెళ్ళిపోయాడు వాడి వెనకాలే నేను వెళ్లాను శంకరం నెమ్మదిగా వెనకా ముందూ అంతా కలయ చూస్తూ వచ్చాడు అరుగు మీదికి నాన్నగారు అన్నయ్య కేసి తిరిగి "పిల్ల నచ్చిందిరా? యింకనీ దేశదువాయి" అనేశారు అన్నయ్యవద్దని చెప్పబోయాడు కాని అక్కడ చెప్పలేక పోయాడు "తర్వాత చెప్తా నాన్నా" అని మొఖం ముడిచాడు అన్నయ్యకూ నాకూ కూడా శంకరం మీద లోలోపల అనేక విధాల అనుమానం కలిగింది పీక నులిమేదామా అన్నట్టుగా చూస్తున్నాడు అన్నయ్య శంకరం కేసి శంకరం ఎవరివైపూ చూడలేదు ఇంటి లోపలికి తన దృష్టిని పోనిస్తున్నాడు ఇంతలో కృష్ణారావుగారు "ఒరే శంకరం, లోపలికి వెళ్ళి కనుక్కురారా," అని ఆజ్ఞాపించారు శంకరాన్ని శంకరం రెండు అంగల్లో లోపలికి వెళ్ళాడు ఆ వేశంతో కూడిన మా దృక్కులు శూన్యంగా మారాయి "శంకరం కృష్ణారావుగారికెలా తెలుసు నాన్నా," అని ప్రశ్నించాను నాన్నగార్ని "ఓరివెర్రిబాగులాడా, అతడు కృష్ణారావుగారి అబ్బాయి"

ఒక్కమాటుగా అన్నయ్యకీ నాకూ స్పృహ తప్పినంత పనైంది అన్నయ్యలో అమితమైన చైతన్యం కనిపించింది నోరు విప్పి ఏదో చెప్పబోయాడు మళ్లీ ఎందుకులే అని వూరుకున్నాడు ఇంతలో లోపల నుంచి శంకరం చిరునవ్వుతో వచ్చి కృష్ణారావు గారి వేపు తిరిగి తల నిలువుగా వూపాడు అతడు అన్నయ్యకిప్పుడు దేవుడులా కనపడుతున్నాడు "బా " అని శంకరం మా అన్నయ్యని తన మనసారా ఒక్క మారవేశాడు అందరం శంకరంవైపు
తిరిగాము ★


## నారసింహ లేహ్యాము




...ంగారుతో చేరినది మేహము ...క్షాత, విస్ఫుట్లుప వగైరా హరించి ...లము రక్తవృద్ధి కల్గించును 20రో. డబ్బీ రు 3-4-0 పోస్టేజి రు 1-1-0

పి పి ఎ అండ్ కో, (ఆయుర్వేద వనాలం)

పెరిదేపి (పోస్టు) — నెల్లూరు జిల్లా.